# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 452 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.30.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి









## వీరాభిమానిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29

మెగాస్టార్ చిరంజీవి రాజేశ్వరి అనే మహిళా వీరాభిమానిని కలిశారు. ఏపీలోని కర్నూలు(D) ఆదోనికి చెందిన ఆమె చిరును కలిసేందుకు అక్కడి నుంచి సైకిల్ తొక్కుకుంటూ హెచ్ వై డి.కి వచ్చారు. సైకిల్పై అంత దూరం నుంచి వచ్చారని తెలిసి ఆశ్చర్య పోయిన చిరంజీవి రాజేశ్వరికి ఓ చీరను బహుమతిగా ఇవ్వడంతో పాటు పిల్లల చదువుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో ఆమె ఎమోషనలై కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతకుముందు ఆమె చిరంజీవికి రాఖీ కట్టారు.

## విద్యాశాఖపై సీఎం రేవంత్ సమీక్ష

విద్యాబోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి-రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29

విద్యార్థులు,టీచర్లకు ఫేషియల్ రికగ్నిషన్ తప్పనిసరి పాఠశాలలు, కళాశాలల్లో నిర్మాణాలను వేగవంతం చేయాలి పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి అవసరమైతే కాంట్రాక్ట్ వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం మధ్యాహ్న భోజన బిల్లులు త్వరితగతిన చెల్లించాలి విద్యారంగంపై చేసేది ఖర్చు కాదు.. పెట్టుబడి-రేవంత్

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో కలిసిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29

మిలాదున్నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి. సెప్టెంబర్ 14 న రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరిన కమిటీ సభ్యులు

## రేవంత్ రెడ్డిని కలిసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29

భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున సీఎం సహాయక నిధికి రూ.10 లక్షలు విరాళాన్ని అందించిన సందీప్ రెడ్డి వంగా, అతని సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా

## 'రిషికొండ'పై మంత్రివర్గ ఉపసంఘం

అమరావతి బ్యూరో : విశాఖలోని రిషికొండలో గత ప్రభుత్వం నిర్మించిన రిసార్ట్ వినియోగానికి అధ్యయనం చేసి, సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ ఉపసంఘంలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని నియమించారు. పర్యాటక, యూత్ అడ్వాన్స్‌మెంట్, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మంత్రి వర్గ ఉపసంఘానికి కన్వీనరుగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## అమెరికా వస్తువుల బహిష్కరణతోనే డాలర్ కదులుతుంది!

### చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు





"ఇంట్లో కూర్చుని ఒక క్లిక్‌తోనే 140 కోట్ల భారతీయులు అమెరికా భారత్ ముందు మోకరిల్లేలా చేయగలరు" అని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

భారతదేశం అభివృద్ధి దిశగా ప్రపంచంలో మొదటి స్థానంలో నిలబడగల శక్తి, క్రమశిక్షణ, నైపుణ్యం, చిత్తశుద్ధి భారతీయులలో ఉంది అని ఆయన స్పష్టం చేశారు. "ఇకపై ఏ దేశం భారత్ దూసుకెళ్లే ప్రగతిని ఆపలేరు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు సంపాదిస్తోంది" అని ఆయన కొనియాడారు.

అమెజాన్, ఆపిల్ యాప్స్‌పై బహిష్కరణ పిలుపు

ప్రస్తుతం అమెజాన్ రోజూ సుమారు 60 లక్షల ఆర్డర్లు స్వీకరిస్తోందని, ఒక్కో ఆర్డర్‌పై కనీసం 100 రూపాయల లాభం వస్తే రోజుకు 60 కోట్లు, ఏడాదికి 2.19 లక్షల కోట్లు రూపాయలు అమెరికా సంపాదిస్తోందని ఆయన వివరించారు. "ఈ డబ్బు ఎక్కడి నుండి వస్తోంది? మన జేబుల నుండే! భారతీయుల కష్టార్జిత ధనంతో అమెరికా ధనవంతమవుతోంది. కానీ మన ప్రయోజనాల కోసం ఒక్క అడుగు ముందుకు వేయడం లేదు" అని ఆయన ప్రశ్నించారు. అందుకే భారతీయులందరూ అమెజాన్, ఆపిల్, అమెరికన్ యాప్స్ అన్నీ తొలగించాలని పిలుపునిచ్చారు.

జనాభా శక్తి – అమెరికాకు తగిన సమాధానం

భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉంది. ఒక్కో వ్యక్తి అమెరికా యాప్‌ను డిలీట్ చేస్తే, ఒకే రోజులోనే అమెరికాకు వేల కోట్ల నష్టం కలుగుతుందని ఆయన అన్నారు. "మన జనాభా ఎవరి విధ్వంసం కోసం కాదు. ఈ జనాభా భారతమాతను ప్రపంచ నంబర్ వన్ స్థానంలో నిలబెట్టే శక్తి" అని చుంచు కుమార్ స్పష్టం చేశారు.

దేశం కంటే ముఖ్యమైనది లేదు

"కష్టకాలంలో దేశం కంటే గొప్పది మరొకటి ఉండదు. మనం ఐక్యంగా నిలిస్తే అమెరికా లాంటి సూపర్ పవర్ కూడా భారతదేశం ముందు తల వంచక తప్పదు. డాలర్ విలువను తగ్గించే శక్తి మన చేతిలోనే ఉంది. అమెరికా సుంకాల యుద్ధానికి తగిన సమాధానం మన బహిష్కరణే. ఇదే భారతమాతకు ఇచ్చే అత్యుత్తమ బహుమతి" అని ఆయన హైలైట్ చేశారు.

## భారీ వర్షాలు, వరదలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే

### వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు విహంగ వీక్షణం

### ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి

### వరద ప్రవాహాన్ని పరిశీలించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 29

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రి స్వయంగా విహంగ వీక్షణం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఏరియల్ సర్వే అనంతరం ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, వరద ప్రవాహాన్ని పరిశీలించారు.




భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం వరకు తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయం నుంచి వేగంగా పెరుగుతోంది. ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల ఇంకా నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది.

## మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖ ఖ్యాతి గడిరచింది సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఆగస్టు 29 విశాఖ అందాలే కాదు. ప్రజలు కూడా క్రమశిక్షణగా ఉంటారు ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో ఏపీ 50 బిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థను కలిగి ఉంది. వ్యవసాయం నుంచి 35 శాతం జీఎస్‌డీపీ వచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమే. హార్టికల్చర్, ల్కైవ్‌స్టాక్, ఆక్వాకల్చర్ రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే ఉన్నాయి. ఏపీలో 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ కొనసాగుతుంది. రైస్‌బౌల్ ఆఫ్ ఇండియాగా ఏపీ ప్రసిద్ధి గాంచింది. ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో ఏపీ ప్రథమస్థానంలో ఉంది సీఎం చంద్రబాబు



# తొలిచూరి మాన్వి - పుట్టినరోజు సందడి

## ఉప్పులేటి కుటుంబంలో వెలిగిన బంగారు దీపం "మాన్వి" తొలిపుట్టినరోజు సందడి అంగరంగ ఆ ఇంట్లో ఆనందోత్సవాల అలజడి.




**భూపాల్ పల్లి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 29**

తల్లిదండ్రులు దివిజ – వినయ్ల ముద్దుబిడ్డగా,
నానమ్మ – తాతయ్యల ఆరాధనగా,
అమ్మమ్మ – తాతయ్యల అల్లారుముద్దుగా,
ప్రేమల హరివిల్లువై మెరిసిపోతున్న ఈ చిన్నారి వేడుకలో
బంధువులు, స్నేహితులు, సత్పహృదయులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.
మాన్వి
ఆమె ఎదుగుదలలో జ్ఞానం,
ఆమె స్వభావంలో గౌరవం,
ఆమె మనసులో ఆత్మగౌరవం నిండాలని అందరూ ఆకాంక్షించారు.
ఉప్పులేటి వంశానికి బంగారు దీపమై,
కుటుంబాన్ని ఏకం చేసే ఆనంద హరివిల్లుగా మాన్వి నిలిచింది.
నీ బుడిబుడి నడకలే ఆ ఇంటి ఉత్సవం,
నీ బుడిబుడి మాటలే ముత్యాల వర్షం.
నీ నవ్వుల్లో వెన్నెల కాంతి,
నీ చూపుల్లో ప్రేమల గంగ.
గారాల పట్టి %–% మాటల కుట్టి కుటుంబానికే ముత్యాల కిరీటం,
మద్దవం ముద్దుల గింజై వంశానికే పరిమళం.
వేమన పలుకులో %–
"బిడ్డ కళ్లలోని చిరునవ్వే దేవాలయ జ్యోతి,
బిడ్డ నడకలోని ముద్దే ఇంటి సత్యం."
శ్రీశ్రీ ఊపులో %–
'బిడ్డ పాదాల్లో భవిష్యత్తు పల్లవులు,
బిడ్డ నవ్వుల్లో విప్లవం విత్తనాలు."
తొలిచూరి సిరి – ఆడబిడ్డ కీర్తి
తొలిచూరి వెలుగులో తులసి మొగ్గ,
ఆడబిడ్డ పుట్టిందంటే ఆనంద హరివిల్లు.
తల్లి కళ్లలో తారల జ్యోతి,
తండ్రి హృదయంలో కలల గీతి.
నవ్వులలో వెన్నెల కాంతి,
చూపుల్లో ప్రేమల గంగాంతి.

అమ్మవారి ఆశీస్సుల అడుగుజాడ,
లక్ష్మి ప్రసాదం ప్రతి మాడ.
సరస్వతి స్వరాల తరగని సిరి,
పార్వతి కాంతుల పరిమళ తరి.
బుడిబుడి నడకలు ఉత్సవ గీత,
బుడిబుడి మాటలు ముత్యాల వీధి.
ఆడబిడ్డ నవ్వు హరివిల్లు వెలుగు,
ఆమె జీవితం ఆశల పలుకు.
"ఆడపాప పుట్టడం అంటే
ఇంట్లో తులసి మొలకెత్తినట్టే,
అష్టైశ్వర్యాలు గుమ్మంలో అడుగుపెట్టినట్టే."
ఈ శుభవేళ
మాన్వి జీవనయాత్రలో జ్ఞానంలో వసంతం,
గౌరవంలో గంగ, ఆత్మగౌరవంలో కాంతి నింపుకోవాలి.

ఆమె ప్రతి అడుగు పల్లెలో దీపమై వెలుగాలి,
ఆమె ప్రతి మాట హృదయాల్లో మధురమై నిలవాలి.
మాన్వి..!
నీ నవ్వు కుటుంబానికి హరివిల్లు,
నీ జీవితం సమాజానికి ఆశాజ్యోతి.
నీ ఎదుగుదల జ్ఞానపు వసంతమై,
నీ స్వభావం గౌరవపు గంగమై,
నీ మనసు ఆత్మగౌరవపు జ్యోతిర్మయమై వెలగాలి.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి చరిత్ర హీనుడు,,





నివాస్ న్యూస్ ఛానల్ ప్రతినిధి, ఆగస్ట్ 30, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. హౌస్ కన్స్ట్రక్షన్‌కు సంబంధించి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. బాధితుడు ఏసీబీని సంప్రదించగా, ఉచ్చుపన్నిన అధికారులు నాగరాజును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ కరీంనగర్ డీఎస్పీ విజయ్‌కుమార్ వెల్లడించారు. అనంతరం చల్లూరు గ్రామ ప్రజలు ఏసిబి వలన చిక్కిన పంచాయతీ కార్యదర్శి విషయం తెలుసుకోగానే గ్రామ ప్రజలు అందరూ కలిసి ఆనందోత్సవం టపాసాలు పేల్చారు,,,

# తాగునీరు ఇవ్వలేని దుస్థితి

## గాడి తప్పిన పార్వతీపురం మున్సిపల్ పాలన

**పార్వతీపురం ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 29:**

వారం రోజులుగా పార్వతీపురం మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలకు తాగునీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షుడు తీళ్ళ గౌరీ శంకర్రావు తదితరులు మాట్లాడుతూ – మున్సిపల్ పాలకులు, అధికారులు తాగునీటి సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి పరిష్కారం లేకపోవడం ప్రజల దురదృష్టమని అన్నారు.

ప్రజల దౌర్భాగ్యం – నీరు రాకపోవడం, వస్తే బురదగానే రావడం

నాగావళి నదిలో పుష్కలంగా నీరు ఉన్నా పార్వతీపురం పట్టణ ప్రజలు తాగునీటికి నోచుకోవడం లేదని, అప్పుడప్పుడూ వచ్చినా ఆ నీరు బురదగా రావడం వల్ల ప్రజలు వ్యాధులకు గురవుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు సుమారు 9 ఎంఎల్డీ నీరు అవసరం కాగా, వారానికి ఒక్కసారి కూడా 2 ఎంఎల్డీలు సరఫరా చేయలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు.

పేదల పరిస్థితి అత్యంత దయనీయం

తాగునీటి కోసం ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్లకు డబ్బు వెచ్చించాల్సి వస్తోందని, కూలీలు తమ రోజువారీ సంపాదనలో



కొంత భాగాన్ని నీటికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు వెచ్చించలేనివారు బోర్లు, బావుల నుండి అస్వచ్ఛమైన నీరు తాగి రోగాలకు గురవుతున్నారని విమర్శించారు.

పాలకులపై తీవ్ర విమర్శలు

"వైసీపీ పాలనలోనూ, ఇప్పుడు కూటమి పాలకుల పాలనలోనూ తాగునీటి సమస్యకు పరిష్కారం కనిపించలేదు. కనీస అవసరమైన తాగునీరు అందించలేని పాలకులు ప్రజలతో మోసం చేస్తున్నారు. కానీ కుళాయి బిల్లులు మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు" అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.

గ్రేడ్ వన్ మున్సిపాలిటీకి కమిషనర్ లేకపోవడం పాలకుల అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పార్వతీపురం ప్రజలకు తక్షణమే తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# మేడారం మహా జాతర పనులు

## సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి - మంత్రి సీతక్క




**ములుగు ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 29:**

జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేసి, అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం మేడారంలో ఐటిడిఏ అతిథి గృహంలో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, పూజారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాశ్వత అభివృద్ధి పనులకు దిశానిర్దేశం

మాస్టర్ ప్లాన్, రీడెవలప్‌మెంట్ ప్లాన్ ప్రగతి గురించి అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జాతరకు సంబంధించిన మొదటి విడత పనులు జాతర లోపల పూర్తవ్వాలి,

గద్దల ప్రాంగణం విస్తరణ, గోవిందరాజు – పగిడిద్దరాజుల గద్దెల స్థల మార్పులు, క్యూ లైన్ విస్తరణ,

నూతన మీడియా పాయింట్ భవనం, ముఖ్యమంత్రి అతిథి గృహం, పూజారుల వసతి భవనం వంటి నిర్మాణాలకు టెండర్లు త్వరితగతిన పూర్తి చేయాలి అని సూచించారు.

భక్తులకు సులభమైన దర్శనం కలిగేలా గద్దలను వరుస క్రమంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వందల ఏళ్ల పాటు నిలిచేలా గిరిజన దేవస్థానం అభివృద్ధి కావాలంటే అందరూ సహకరించాలి అని ఆమె పిలుపునిచ్చారు.

సమన్వయంతో కృషి చేయాలి

"మేడారం మహా జాతర పనులు సకాలంలో పూర్తవ్వాలి. ప్రతి పని నాణ్యతతో ఉండి శాశ్వత అభివృద్ధికి దోహదం చేయాలి. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ.ఓ. వీరస్వామి, ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : మంత్రి పొంగులేటి

**ఖమ్మం జిల్లా, ఆగస్టు 29 (నివాస్ న్యూస్):**

ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి %–% జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి రోడ్ల నిర్మాణం, పంచాయతీ భవనం ప్రారంభం, విద్యార్థులకు షూస్%–%సాక్స్ పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

అభివృద్ధి పనులు

వరదలతో దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, పశువైద్యశాల, త్రాగునీటి పథకాలు, లింక్ కెనాల్ నిర్మాణం వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

పాలేరు – హట్యా తండా వరకు రూ. 1.22 కోట్లతో రోడ్డు మరమ్మత్తులు, మల్లాయిగూడెం%–%భగత్ వీడు వరకు రూ. 3.30 కోట్లతో కొత్త బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. లింగారంతండాలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభమైందని తెలిపారు. జీళ్ల చెరువులో రూ. 2.25 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు, రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డును డబుల్ లైన్, సైడ్ డ్రైన్లతో ఆధునికంగా తీర్చిదిద్దనున్నట్టు చెప్పారు.

సంక్షేమ కార్యక్రమాలు

పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని వివరించారు.

రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9



వేల కోట్ల రైతు భరోసా నిధులు, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు.

4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ప్రతి నియోజకవర్గంలో 3,500 పేదలకు ఇండ్లు కేటాయించామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమవుతున్నాయని వెల్లడించారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40% పెంపు, కాస్మొటిక్ ఛార్జీలు 200% పెంపు చేశామని తెలిపారు.

మంత్రి అనంతరం విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, సాక్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సీఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ కొత్త డీజీగా విక్రమ్ సింగ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

తెలంగాణ విజిలెన్స్ కొత్త డీజీగా విక్రమ్‌సింగ్ మాన్..ప్రస్తుతం హైదరాబాద్ ఆదనపు పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్న విక్రమ్ సింగ్...

# ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు!




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

75 ఏళ్లకు రిటైర్ కావాలని నేను ఎవరికీ చెప్పలేదు. 75 ఏళ్లకు రిటైర్ అవుతానని నేను కూడా చెప్పలేదు. 75 ఏళ్ల తర్వాత కూడా చురుగ్గా పనిచేసే శక్తి ఉంటుంది. సంఘ్ ఎలా చెప్తే మేం అలా నడుచుకుంటాం ఆర్ఎస్ఎస్ వందేండ్ల కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ భగవత్

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాక

రాజమహేంద్రవరం రూరల్‌మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ శుక్రవారం రాత్రి ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేశారు. ఆమెను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పి డి.నరసింహ కిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సంక్షేమం, రక్షణ, హక్కుల పరిరక్షణ, జిల్లా స్థాయిలో సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న వనరులు, భవిష్యత్ కార్యాచరణ వంటి పలు అంశాలపై చర్చించారు. మహిళా కమిషన్ సూచనలు, మార్గదర్శకాలను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పని చేస్తోందని కలెక్టర్, ఎస్పి తెలిపారు.

# మహబూబాబాద్ జిల్లాలో బెంబేలెత్తిస్తున్న శునకాలు

**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్**


ఆగస్టు 29 మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా శునకాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. జిల్లాలో 2021-22 సం.లో 2,877, 2022-235 3,423, 2023-245 3,531, 2024-2555 5,505, 2025 ?? ?? ఇప్పటి వరకు జిల్లాలో శునకాల వల్ల 1,218 మంది గాయపడ్డారని గణాంకాలు చెబుతున్నాయి. కాగా, శునకాలకు టీకాలు



వేయించాలని, అధికారులు సత్వరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విశాఖపట్నాన్ని ఐటీ రాజధానిగా నారా లోకేష్





**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 29**

తీర్చిదిద్దుతున్నాం. ప్రత్యేక రైల్వే జోన్ తో విశాఖకు మరింత ప్రగతి చేకూరుతుంది. మరోవైపు వైద్య పరికరాల తయారీకి, ఫార్మా సంస్థలకుహోకేంద్రంగాహోవిశాఖ జిల్లా అభివృద్ధి చెందుతోంది. 'విశాఖ అభివృద్ధేహోఆంధ్రప్రదేశ్ అభివృద్ధి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూహోఅంటుంటారు. అందుకే ఆయన విశాఖ అభివృద్ధిపైహోప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.


# హరి మామయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘననివాళులు అర్పిస్తున్నాను మంత్రి నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు విశేష సేవలందించారు. సినీ రంగంలోనూ తనదైన నటనతో తెలుగువారిని అలరించారు. హరి మామయ్య లేనిలోటు తీర్చలేనిది సినీ, రాజకీయ రంగానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం మంత్రి నారా లోకేష్

# గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ఈరోజు నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్రాఫిక్ అంక్షలు ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, పివిఎన్ఆర్ మార్గ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకూ ట్రాఫిక్ ఆంక్షలు లిబర్టీ, ఖైరతాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసుల సూచన కవాడిగూడ,బేగంపేట్,మినిస్టర్ రోడ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లింపు.

# అనుమతులకు మించి అదనపు అంతస్తులు కడుతున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది....







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు లోని వెస్ట్ గాంధీనగర్ మరియు సూర్య నగర్ కాలనీలలో అనుమతులకు మించి అదనపు అంతస్తులు కడుతున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆ నిర్మాణాలపై మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి సదరు నిర్మాణాలపై ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అధికారుల నిర్లక్ష్యం వైఖరిపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు అనుమతులు ఒకలా తీసుకొని




నిర్మాణాలు మరోలా చేపడుతున్న ఇట్టి అక్రమ నిర్మాణాల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పూర్తి చేయాల్సిన సమయం దాటిపోయిన రోడ్డు పనులు నత్త నడక నడుస్తున్నాయి. అని నాగారం మున్సిపల్ ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఈ ప్రధాన రహదారిని త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నాగారం నుండి యన్నంపేట వరకు జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను నత్తనడక నడుస్తున్న కారణంగా ఈరోజు మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సెక్రటేరియట్ లిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ లిఅర్బన్ డెవలప్మెంట్ అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇలంబర్తి ఐఏఎస్ కలిసి ఎంతోమంది ప్రమాదాలకు గురవుతున్నారని ఇప్పటివరకు ఐదు మంది ప్రాణాలు కోల్పోయారని, పూర్తి చేయాల్సిన సమయం దాటిపోయిన పనులు నత్త నడక నడుస్తున్నాయి. అని నాగారం మున్సిపల్ ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఈ ప్రధాన రహదారిని త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. తక్షణం ఎస్ సీ కీ ఫోన్ చేసి రెండు రోజుల్లో పనుల మీద సమీక్ష జరిపి తక్షణమే నాకు నివేదిక ఇవ్వాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించడం జరిగింది అదేవిధంగా హెచ్ఆర్డిసిఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ కలవడం జరిగింది మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నక్కకిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, కె నాగరాజు వారితో పాటు వెళ్లడం జరిగింది..

# 10 అనామక పార్టీలు

## 4,300 కోట్ల విరాళాలు, 54 వేల ఓట్లు మాత్రమే!

## "ప్రజాస్వామ్యం పారదర్శకత కోల్పోతే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది"

## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**న్యూఢిల్లీ ప్రతినిధి న్యూస్ ఆగస్టు 29:**

గుజరాత్‌లో నమోదు అయిన పది అనామక రాజకీయ పార్టీలు కేవలం ఐదేళ్లలోనే ?4,300 కోట్ల విరాళాలు స్వీకరించగా, ఎన్నికల్లో వీటి ప్రభావం శూన్యానికి సమానంగా ఉన్న విషయం బయటపడింది. ఈ పది పార్టీల అభ్యర్థులు ఐదు సంవత్సరాల్లో కలిపి కేవలం 54,069 ఓట్లు మాత్రమే సాధించారు. ప్రజలు పట్టించుకోని పార్టీలకు ఇంతటి విరాళాలు రావడం, ఖర్చుల లెక్కల్లో అసమానతలు బయటపడటం గట్టి అనుమానాలకు తావిస్తోంది.

అసలు గణాంకాల గోల్మాల్

2019–20 నుండి 2023–24 మధ్య ఈ 10 పార్టీలకు వచ్చిన విరాళాల మొత్తం ?4,800 కోట్లు.

ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్లలో ఖర్చు ?39.02 లక్షలు మాత్రమేనని చూపించగా,

ఆడిట్ రిపోర్టులో మాత్రం ఖర్చులు ?3,500 కోట్లుగా నమోదు అయ్యాయి.

లోక్‌షాహి పార్టీ ఒక్కటే ?1,045 కోట్ల విరాళాలు స్వీకరించింది.

సత్యవాది రక్షక్ పార్టీ అధ్యక్షుడు బిరెన్ పటేల్ మాట్లాడుతూ, "మాకు వచ్చిన డబ్బు గురించి వివరాలు సీఏ వద్ద ఉంటాయి" అని తప్పించుకోవడం విశేషం.

ఇంత పెద్ద తేడా, పారదర్శకత లేకపోవడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

విరాళాల వెనక రహస్యం?

1. విరాళాలు 23 రాష్ట్రాల నుండి వచ్చినప్పటికీ దాతల పేర్లు ఎక్కడా వెల్లడి కాలేదు.

2. ఈ నిధులు ఎలక్టోరల్ బాండ్స్ ద్వారానే వచ్చినట్టు అంచనా.

3. కానీ ఎలక్టోరల్ బాండ్స్ వ్యవస్థను 2024లో సుప్రీం కోర్టు అసంవిధానికమని ప్రకటించింది.

4. ఈ బాండ్ల వెనుక ఉన్న నిజమైన దాతలు ఎవరు? ఆ డబ్బు చివరికి ఎటు వెళ్లింది? అనే ప్రశ్నలకు సమాధానం లేదు.

"షెల్ పార్టీలా వాడుకున్నారా?"


ఈ పది పార్టీలు ప్రజల్లో ఎటువంటి ఆధారం లేకుండా, పెద్ద ఎత్తున విరాళాలు పొందడం వల్ల, ఇవి ఒక ప్రధాన జాతీయ పార్టీకి షెల్ (ముసుగు) పార్టీలుగా పనిచేసి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.

డాక్టర్ సుమంత్ రామన్ వ్యాఖ్యానిస్తూ – 'ఊరు పేరు లేని పార్టీలకు వేల కోట్లు రావడం అనుమానాస్పదం. ఎన్నికల సంఘం దీనిపై సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యం విలువను కాపాడాలంటే ఆర్థిక పారదర్శకత తప్పనిసరి" అన్నారు.

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ వ్యాఖ్యలు

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్రంగా స్పందిస్తూ ..!

"దేశ ప్రజాస్వామ్యం సొమ్ము లెక్కల్లో మునిగిపోతోంది. పేదల కోసం రూపాయి



ఖర్చు పెట్టడానికి వెనుకాడే ప్రభుత్వాలు, పేరు కూడా తెలియని పార్టీలకు వేల కోట్ల విరాళాలు వెళ్ళడం ఏ న్యాయం?" అని ప్రశ్నించారు.

"గుజరాత్‌లో వెలుగుచూసిన ఈ గోల్మాల్ కేవలం అక్కడి విషయం కాదు. ఇది దేశ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడానికి వేసిన పన్నాగం. ఎలక్టోరల్ బాండ్స్ వ్యవస్థను ఒక జాతీయ పార్టీ తన స్వార్థ ప్రయోజనాలకు వాడుకుందని ఇది స్పష్టంగా చూపుతోంది" అని అన్నారు.

"ఇప్పటికైనా ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలి. నిజాలు బయటపెట్టాలి. లేకపోతే ప్రజాస్వామ్యం అనే పదం కేవలం పుస్తకాల్లోనే మిగిలిపోతుంది" అని హెచ్చరించారు.

సమాజానికి హెచ్చరిక

ఈ సంఘటనలతో, భారతీయ ప్రజాస్వామ్యం ధనశక్తి బందీగా మారుతోందన్న వాస్తవం మరింత బలపడింది. ఓటు వేస్తున్న ప్రజలకు పారదర్శకత హక్కు ఉంది. కానీ పేరు కూడా లేని పార్టీలకు వేల కోట్లు విరాళాలుగా చేరి, అవి చివరికి ఎవరి చేతుల్లోకి వెళ్తున్నాయో తెలియకపోవడం ఒక పెద్ద ప్రమాదం.

చుంచు కుమార్ మాటల్లో – "దేశ భవిష్యత్తు మన చేతుల్లో ఉంది. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే, ఇలాంటి ముసుగు పార్టీలకు, నల్లధన రాజకీయాలకు ముగింపు పలకాలి. లేని పక్షంలో రేపటి తరాలు మనల్ని క్షమించవు."


# మల్కాజిగిరి జిల్లా సమావేశ మందిరంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో పాల్గొన్నారు....






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా. మన విధి నిర్వహణలో మనం చేయగలిగినంత మంచి, సహాయం ప్రజలకు చేయాలని అందులో భాగంగానే జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు తన పదవి విరమణరోజు కూడా తన వంతుగా సైక్లింగ్ లో బాలికలు రాణించాలనే సదుద్దేశ్యంతో వారికి సైకిళ్ళు ఇప్పించాలని ఫైల్ పెట్టి అనుమతి పొందినారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశ మందిరంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు ను శాలువ, పూల బొకెతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు 35 సంవత్సరాల సుదీరా ప్రయాణం చేసి తన కేరీర్ ను విజయవంతం చేసుకొని మిగిలిన ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు దాదాపు 14 జిల్లాలలో తన సేవలను అందించారన్నారు. ప్రతి ఉద్యోగి తన సర్వీసు కాలంలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరితో గౌరవంగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కించేందుకు తనవంతు సహకారాన్ని అందించాలన్నారు. మనం వెనక్కి తిరిగి చూసుకుంటే మనం సంపాదించుకున్న పేరు, మంచితనం కనపడాలని కలెక్టర్ అన్నారు. పదవి విరమణ అనంతరం0 గోపాల్ రావు తన కుటుంబానికి, తన వ్యక్తిగతంగా సమయం కేటాయించి ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కలెక్టర్ కోరుకున్నారు. ముందుగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శ్రీ మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఫోటొకు జిల్లా కలెక్టర్ పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ,డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి,సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎఓరాంమోహన్, ఎల్డిఎం శివప్రసాద్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# నియోజకవర్గ 108 అంబులెన్సుల సేవలు బాగున్నాయి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే రివ్యూ చేయడం జరిగింది అందులో భాగంగా నియోజకవర్గం లోని 108 అంబులెన్స్ సేవలపై కూడా రివ్యూ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఏ మండలంలోని ఏ గ్రామంలో నైనా వైద్య సహాయం అవసరం వస్తే వెంటనే మీరు108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వెంటనే,సంఘటన స్థలానికి సిబ్బంది చేరుకుని, మీకు అంబులెన్స్ లోనే టెక్నీషియన్ సహాయంతో ప్రథమ చికిత్స చేస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చేరుస్తుంది ఈ సేవలను నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్సులు పనితీరు మంచిగా ఉందని సిబ్బందిని మరియు సంస్థ అధికారులను అభినంది, సిబ్బందికి తగిన సూచనలు చేశారు

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు బాషా దినోత్సవం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం. పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరు లో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడలునిర్వహించడం జరిగింది జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఆ కార్యక్రమంలో పాఠశాల క్రీడాకారుల కోసం నరసింహారెడ్డి క్రీడా సామాగ్రిని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి స్వచ్ఛందంగా కార్యక్రమంలో అందజేయడం జరిగింది ఎంఈఓ మురలీధర్ రెడ్డి క్రీడల ప్రాముఖ్యతను తెలుపుతూ పాఠశాల పిడిని నరసింహారెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# గోపాల్ పూర్ మారుతి కాలనీ లో వినాయకుని మండపం లో కుంకుమ పూజ బ్రహ్మాండంగా భక్తిశ్రద్ధలతో పూజారిచే పూజ చేయడం జరిగింది పూజ తర్వాత అన్నదానం కూడా చేశారు..





**హనుమకొండ జిల్లా ఆగస్టు 29 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఈ రోజు గోపాల్ పూర్ మారుతి కాలనీ లో వినాయకుని మండపం లో కుంకుమ పూజ బ్రహ్మాండంగా భక్తిశ్రద్ధలతో పూజారిచే పూజ చేయడం జరిగింది పూజ తర్వాత అన్నదానం కూడా చేశారు అన్నదానం చేసిన దాత పేరు తాళ్ల దామోదర్ రెడ్డి , ఆయన కుటుంబ సభ్యులకు వినాయక ఉత్సాహ కమిటీ మరియు అభివృద్ధి కమిటీ వారు అభినందించారు. గోర్ బంజారా కమిటీ వారు కూడా అభినందించారు ప్రతిరోజు మండపం వద్ద పూజారిచే ఉదయం సాయంత్రం పూజ చేయిస్తున్న కమిటీ సభ్యులు కావున కాలనీవాసులు సాయంత్రం ఉదయం మీకు వీలైనప్పుడు వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజ చేయించుకోవాలని కమిటీ మెంబర్స్ కోరుచున్నారు....

# ఘట్కేసర్ మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. రెవెన్యూ సదస్సులలో మరియు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని ఆయన తెలిపారు. శుక్రవారం ఘట్కేసర్ మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో మరియు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి వాటి సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ఘట్కేసర్ మండలం పరిధిలో పరిష్కారం కాని దరఖాస్తులను వెంటనే ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరత్రా సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓ ను అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు.డఅనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమీషనర్ రాజేష్ తో కలిసి ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారలకు అవసరమైన సలహాలు, సూచనలు అదనపు కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దార్రజని, డిటిరాజేందర్, సీనియర్ అసిస్టెంట్ఆదిత్య, సర్వేయర్ రూపా, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.....

**ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ నమస్కారం. ఈ ఫైలింగ్ కు ఆఖరి తేదీ సెప్టెంబర్ 15వ తారీకు. ఈ క్రింది సూచనలు పాటించవలసినదిగా మనవి**

నూతన స్లాబ్ విధానంలో పన్ను చెల్లించిన వారు మీ ఇన్కమ్ టాక్స్ క్యాలిక్యులేషన్ షీట్ మొదటి పేజీని పంపించవలసి ఉంటుంది.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

అదేవిధంగా నూతన టాక్స్ విధానాల్లో ఎటువంటి మినహాయింపులు లేవు కాబట్టి గత ఆర్థిక సంవత్సరంలో లిఅదనంగా పొందిన ఆదాయం మీద తప్పనిసరిగా ఇప్పుడు పన్ను చెల్లించవలసి ఉంటుంది. సేవింగ్స్ బ్యాంక్ ఖాతా నందు జమకాబడిన వడ్డీ మరియు ఇన్కమ్ టాక్స్ రిఫండ్ పొందడం వలన అదనంగా వచ్చిన వడ్డీ మరియు ఇతర ఆదాయాలు పై ఫైలింగ్ చేసేటప్పుడు పన్ను కట్టవలసి ఉంటుంది. గమనించగలరు.

# జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష మరియు జాతీయ క్రీడా దినోత్సవం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా గిడుగు రామమూర్తి,హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి లను పురస్కరించుకొని జాతీయ భాషా దినోత్సవాన్ని,జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్ ను శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు వారందరికీ ప్రాతఃస్మరణీయుడని భాషా సంస్కర్తగా,నవరస భాష వ్యాసకర్తగా,ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికుడిగా పేరుపొందిన వ్యక్తిగా,భాషా రంగంలో గిడుగు చేసిన కృషి అపారమైంది అన్నారు. అందుకే గిడుగు వెంకట రమణమూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహిస్తున్నామని విద్యార్థులకు వివరించారు.తదనంతరం ప్రిన్సిపాల్ భీ%శీ%రెడ్డి, ఉపాధ్యాయులు సిద్రాం మాట్లాడుతూ ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ధ్యాన్ చంద్ ఒకడని భారతదేశానికి హాకీలో 1928,1932,1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మరియు విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడలలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రాధిక, ప్రభావతి,అరుణ,లక్ష్మీ,నర్మద తదితరులు పాల్గొన్నారు.

# హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



నివాన్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని, క్రీడల్లో అత్యున్నత స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ధ్యాన్ చంద్ వరుసగా మూడు ఒలింపిక్స్ లో ఒంటి చేత్తో భారత దేశానికి హాకీలో బంగారు పతకాలు తీసుకుని వచ్చాడని, ఆయన జయంతి సందర్భంగా ప్రతి ఏటా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఎలాంటి సదుపాయాలు లేని సమయంలో, హకీలో మంత్రముగ్ధులను చేస్తూ, ధ్యాన్ చంద్ చూపించిన ప్రదర్శన... అలనాటి జర్మనీ నియంత హిట్లర్ ను సైతం కట్టిపడేసిందని అన్నారు. ధ్యాన్ చంద్ మైదానంలో ఉంటే ప్రత్యర్థులు ఆశలు వదులుకునే వారని అన్నారు. అందుకే ధ్యాన్ చంద్ కు హాకీ మాంత్రికుడు అనే బిరుదు వచ్చిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తూ, సరికొత్త స్పోర్ట్స్ పాలసీ తీసుకు వచ్చిందని, క్రీడల్లో అత్యున్నత స్థాయికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. క్రీడలతో మెరుగైన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభించి అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. విద్యార్థులకు చిన్న నాటి నుంచే క్రీడలపై ఆసక్తి కలిగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, కట్టా వెంకటేష్, మందుల నరేందర్, బోయ వెంకటేష్, ఓబులేష్, అస్మొద్దీన్, కల్లూరి గోవర్ధన్, బ్యాగరి సురేష్, తిరుమలాపూర్ నరసింహ అఫ్రోజ్, ఆనంపల్లి రమేష్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ చెరువులో నిర్వహిస్తున్న ఏర్పాట్లను అడిషినల్ డిసిపి పురుషోత్తం తో కలిసి కలెక్టర్ తనిఖీ చేసారు...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నివాన్ న్యూన్ ప్రతినిధి:మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్ గా వినాయ నిమజ్జనాన్ని జరుపుకోవాలని,అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ చెరువులో నిర్వహిస్తున్న ఏర్పాట్లను అడిషినల్ డిసిపి పురుషోత్తం తో కలిసి కలెక్టర్ తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి వారు నిర్మిస్తున్నరోడ్డును పరిశీలించి, వినాయక వాహనాల రాకపోకలకు సరిపడే విధంగా రోడ్డు నిర్మించాలని సూచించారు. చెరువులో నీటి శాతం పెరిగినందున నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్ పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. చెరువు దగ్గరరెండు పాయింట్లలో క్రేన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, లైటింగ్, శానిటేషన్, వైద్య సదుపాయం, త్రాగునీరు, టాయిలెట్లు అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కంటె ఎక్కువ వినాయక విగ్రహాలు నిమజ్జనం అవుతాయని అందుకనుగుణంగ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు, ట్రాఫిక్ బందోబస్తు, మత్య , ఫైర్ శాఖల వారు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా ఆనందోత్సహాలతో జరుపుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని కలెక్టర్ అన్నారు. చెరువు పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటి అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, అర్ అండ్ బి అధికారి శ్రీనివాస్ మూర్తి, శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మధుసూదన్, విద్యుత్తు శాఖా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకున్న ఎస్ ఐ కు ఏడేళ్ల జైలు శిక్ష ! ఏసీబీ కోర్టు సంచలన తీర్పు

**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 29**



ముద్దాయిలను అరెస్టు చేయకుండా ఉండేందుకు లక్ష రూపాయలు లంచం తీసుకున్న సబ్-ఇన్స్పెక్టర్కు ఏసీబీ కోర్టు భారీ శిక్ష విధించింది. ఏడేళ్ల జైలు శిక్షతో పాటు 2.5 లక్షల రూపాయల జరిమానాను కూడా విధించింది. ముద్దాయిలను అరెస్టు చేయకుండా ఉండేందుకు లక్ష రూపాయలు లంచం తీసుకున్న సబ్-ఇన్స్పెక్టర్కు ఏసీబీ కోర్టు భారీ శిక్ష విధించింది. ఏడేళ్ల జైలు శిక్షతో పాటు 2.5 లక్షల రూపాయల జరిమానాను కూడా విధించింది. విశాఖపట్నంలో నివసిస్తున్న ఓ మహిళ తన భర్త మంగరాజు, అతని తల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్ల పై వరకట్నం కోసం వేధిస్తున్నారని ఫిర్యాదు చేసింది. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్లో పెద్దయ్య 2015లో ఎస్సైగా పని చేస్తున్న సమయంలో సదరు మహిళ ఫిర్యాదు చేశారు. దీంతో మంగరాజు, అతని కుటుంబ సభ్యులపై వరకట్నం నిషేధం చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ముద్దాయిలను అరెస్ట్ చేయకుండా ఎస్సై తాత్సారం చేశారు. అరెస్ట్ చేయకుండా ఉండేందుకు మంగరాజు నుంచి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు.

# ఎఎన్యు దూరవిద్య కోర్సుల నోటిఫికేషన్ విడుదల

ఎఎన్యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ దూర విద్య ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు దూర విద్య కేంద్రం (సిడిఇ) డైరెక్టర్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సెమిస్టర్ విధానంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ), డెబ్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) 23 పీజీ కోర్సులకు అనుమతి లభించిందన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 10 చివరితేదీగా చెప్పారు.ఆర్ట్సులో ఎంఎ ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్ వర్క్, జర్నలిజం, హెచ్ఆర్ఎం వంటి 11 కోర్సులు, పీజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ ఎం.కామ్ అకౌంటెన్సీ, బ్యాంకింగ్, ఎంబీఏ జనరల్ మొత్తం 3 కోర్సులు, లైబ్రరీ ప్రోగ్రామ్స్ మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సు.సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బొటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ తదితర 8 సైన్స్ కోర్సులు. కోర్సుల కాల వ్యవధి, విద్యార్హతలు, ఫీజులు తదితర వివరాలను 0863-2346222, 9848477441 ఫోన్ నంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని వెంకటేశ్వర్లు సూచించారు.

# గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు నివాళులర్పించిన మంత్రి నారా లోకేష్






**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని శాప్ ఆధ్వర్యంలో విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్నాను. మేజర్ ధ్యాన్ చంద్, తెలుగు భాషా వికాసానికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు నివాళులు అర్పించాను. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించాను. ఎనర్జీ, టాలెంట్, డిటర్మినేషన్ మన ఆంధ్ర రాష్ట్ర యువకుల బ్లడ్ లోనే ఉంది. ప్రభుత్వ పరంగా క్రీడాకారులను పోత్సహిస్తాం. గ్రాస్ రూట్ మూమెంటమ్ క్రియేట్ చేస్తేనే సమాజంలో మార్పు వస్తుంది. క్రీడల కోసం ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పిస్తామని వివరించాను. అనంతరం ప్రముఖ క్రీడాకారులను, వివిధ క్రీడల్లో రాణించిన వారిని సత్కరించాను.

# బోధన-అభ్యాస సామాగ్రితో విద్యార్థుల అభ్యాసాన్ని మరింత సులభతరం చేయవచ్చు : డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ

**ఉపాధ్యాయుల ప్రతిభను వెలికితీయడం కోసమే టి.ఎల్.యం**

**మేళా నిర్వహణ ఎసిఎంఒ కీసరి.రమేష్**

**చెన్నంగలగడ్డ ఆశ్రమ పాఠశాలలో విజయవంతంగా టి ఎల్ యం మేళా**

**నివాస్ న్యూస్ ఇల్లందు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెన్నంగలగడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బోధన-అభ్యాస సామగ్రి (టి ఎల్ యం) మేళా ఘనంగా నిర్వహించబడింది. ఇల్లందు సహాయ గిరిజన అభివృద్ధి సంక్షేమ అధికారి పరిధిలోని ఆళ్లపల్లి,గుండాల, ఇల్లందు,టేకులపల్లి, జూలూరుపాడు మండలాలకు చెందిన 63 పాఠశాలల ఉపాధ్యాయులు ఈ మేళాలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు మణెమ్మ,ఎ.సి.ఎం.ఓ కె.రమేష్,ఇల్లందు ఎ.టి.డి.ఓ రాధ హాజరై ఉపాధ్యాయులకు మార్గదర్శక సూచనలు అందించారు.అలాగే వివిధ మండలాల నుండి ఎస్.సి.ఆర్.పి లు, ప్రాధమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరై ఉపాధ్యాయులను ప్రోత్సహించారు.ఈ మేళాలో ఉపాధ్యాయులు రూపొందించిన సృజనాత్మక బోధన-అభ్యాస సామగ్రి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా రూపకల్పన చేసిన పద్ధతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ మాట్లాడుతూ...ఇలాంటి మేళాలు ఉపాధ్యాయుల ప్రతిభను వెలికితీయడంతో పాటు విద్యార్థుల అభ్యాసాన్ని మరింత సులభతరం చేస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో తయారుచేసిన ఉద్దీపకం పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ విజయవంతమైన కార్యక్రమం నిర్వహణలో చెన్నంగలగడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నామ నాయక్,ఉపాధ్యాయ సిబ్బంది చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారు.

# ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ,

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

కృష్ణానది వరద ప్రవాహం శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 2.95, ఔట్ ఫ్లో 3.37 లక్షల క్యూసెక్కులు

నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.52, ఔట్ ఫ్లో 2.47 లక్షల క్యూసెక్కులు

పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 2.29, ఔట్ ఫ్లో 2.10 లక్షల క్యూసెక్కులు

ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 3.94 లక్షల క్యూసెక్కులు

మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ

వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలి

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెరుగుతున్న గోదావరి

భద్రాచలం వద్ద ప్రస్తుతం 35.3 అడుగుల నీటిమట్టం

కూనవరం వద్ద నీటిమట్టం 17.06 మీటర్లు

పోలవరం వద్ద 11.45 మీటర్లు

ధవళేశ్వరం వద్ద ఇన్/ఔట్ ఫ్లో 6.59 లక్షల క్యూసెక్కులు

కృష్ణా,గోదావరి నదిపరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వాగులు,కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు

ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ.

# మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలతో ఘన నివాళులు**


**విద్యార్థులు చదువులతో పాటు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి : హెచ్ఎం యన్ .చందు**

**నివాస్ న్యూస్ పాల్వంచ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ఆదర్శ క్రీడా పాఠశాలలో ఆగస్టు 29న హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.చందు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ భారత క్రీడలకు అందించిన సేవలు అపారమని,ఆయన క్రీడాస్ఫూర్తి ప్రతి విద్యార్థికి ఆదర్శమని చెప్పారు. విద్యార్థులు క్రీడల ప్రాధాన్యత, ఆరోగ్యం కోసం క్రమం తప్పని శారీరక వ్యాయామం అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ఈ టి అంజయ్య, శంకర్ వెంకటేశ్వర్లు, ఎస్.బాలు, స్వరూప రాణి, పద్మావతమ్మ, ఇంగ్లీష్ బాలు, సతీష్ కుమార్,భగవాన్ దాస్, కోటేశ్వరరావు, రామ్ ధన్ కృష్ణ,సుక్య,రవి, శశిజ్ఞత, వెంకన్న, భాస్కర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 40 లేదా అంతకంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్నవారికి యధావిధిగా పెన్షన్ ఏపీ ప్రభుత్వం



GOVERNMENT OF ANDHRA PRADESH
SOCIETY FOR ELIMINATION OF RURAL POVERTY
(Dept. of Rural Development)
(Regd.No.1311 of 2000 CC No.67/2014)
NTR - Administrative Block, PNBS, Vijayawada - 520001

Vakati Karuna, IAS.,
Chief Executive Officer

Memo No. 2881131 NTRBPS/2024 , dated 25-08-2025

Sub:-SERP - NTR Bharosa Pension Scheme - Sanction of Disabled Pensions to Temporary SADAREM Certificate with 40% and above disability persons - Instructions - Issued.
Ref:Memo No.2474995/Rd.I/A1/2024, PR&RD(RD.I) Dept Dated 13.08.[illegible]

In the reference cited, the Government has issued guidelines on issue of revised SADAREM certificate and conversion/cancellation of ineligible health and disabled pensions.

Accordingly, notices were issued to the ineligible health and disabled pensioners for conversion/cancellation of pensions.

The Government has decided to continue disabled pensions to temporary SADAREM certificate with 40% and above disability.

All the MPDOs/Municipal Commissioners are directed to withdraw the notices issued to persons with temporary SADAREM certificate with 40% and above disability.

V KARUNA IAS
Chief Executive Officer

To
All the District Collectors in the State
All the MPDOs/Municipal Commissioners in the State
Copy to all the Project Director,DRDAs in the State

Digitally signed by
KARUNA VAKATI
Date: 25-08-2025
17:59:58

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

వైకల్యం 40 లేదా అంత కంటే ఎక్కువ ఉండి రీ అస్సెస్మెంట్ సదరం సర్టిఫికేట్ లో తాత్కాలిక సదరం వైకల్యం ఉన్న వారికి పెన్షన్ యదావిదిగా కొనసాగిమవు చేయాల్సిందిగా ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల

# రూ.56 లక్షల జీహెచ్ఎంసీ నిధులు కాజేసిన మహిళా కంప్యూటర్ ఆపరేటర్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

జీహెచ్ఎంసీలో క్రమక్రమంగా బయటపడుతున్న అవినీతి బాగోతాలు శేరిలింగంపల్లి జోన్‌లోని చందానగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో పౌర సేవ కేంద్రాల్లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సుభాషిణి అనే మహిళ ట్రేడ్ లైసెన్స్, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తి పన్ను దరఖాస్తుల స్వీకరణ వంటి పనులకు ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులు జీహెచ్ఎంసీ ఖజానాలో జమ చేయలేదని తేల్చిన ఆడిటర్లు 2024 - 25 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు రూ.56 లక్షలు కాజేసినట్టు నిర్ధారించిన ఆడిట్ అధికారులు ఆడిట్ జరుగుతుందని తెలిసి విధులకు హాజరు కాకపోవడంతో, ఆమెను బలవంతంగా కార్యాలయానికి రప్పించిన ఉన్నతాధికారులు నిధులు కాజేసినట్టు అంగీకరించి, కేవలం ఒక్క రోజులోనే జీహెచ్ఎంసీ ఖాతాలో రూ.56 లక్షలు జమ చేసిన మహిళా ఆపరేటర్ సుభాషిణి.

# నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని లేపేస్తే డబ్బే డబ్బు అంటూ వీడియో వైరల్



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 29**

మద్యం తాగుతూ వీడియో తీసుకున్న రౌడీషీటర్లు కోటంరెడ్డిని హత్య చేస్తే డబ్బే డబ్బు అంటూ సంభాషణ వీడియోలో ఉన్న రౌడీషీటర్లు శ్రీకాంత్, జగదీష్, మహేష్, వినీత్ గా గుర్తింపు

# విజయనగరం రైల్వేస్టేషన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

అదుపుతప్పి పక్క ట్రాక్‌పై పడిన మూడు బోగీలు. పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం.

# దావత్ పేరుతో దారుణం మామిడి తోటలో మట్టిలో కలిపేశారు అసలు విషయం తెలిస్తే షాక్!

**గుప్త నిధుల సమాచారం ఇస్తానని లక్షల రూపాయలు వసూలు చేశాడు.**

**వివరాలు చెప్పమంటే స్పందన లేదు.**

**గట్టిగా నిలదీస్తే మరిన్నీ డబ్బులు కావాలని డిమాండ్ చేశాడు.**

**అంతేకాదు తాంత్రిక పూజల పేరుతో బెదిరింపులకు పాల్పడ్డాడు.**

**చివరికి దీంతో ధోకా చేసిన వ్యక్తిని మట్టిలో కలిపేశారు.**

**నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ మర్డర్ తీవ్ర కలకలం రేపుతోంది.**

**నాగర్ కర్నూల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 29**



తన వద్ద ఉన్న గుప్త నిధుల సమాచారం ఇస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని దారుణంగా హతమార్చారు ఓ గుప్తనిధుల వేట బ్యాచ్. ఆ వ్యక్తిపై దాడి చేసి.. ఇంకా శ్వాసవీడక ముందే పూడ్చేసి సజీవసమాధి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారం గ్రామ సమీపంలో జరిగిన ఈ దారుణ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. కోడేరు పోలీస్ స్టేసన్‌లో నమోదైన రంగస్వామి మిస్సింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఈ కిరాతక ఘటన వెలుగులోకి వచ్చింది. అచ్చంపేట పట్టణానికి చెందిన పులేందర్ గౌడ్ అనే వ్యక్తి నేతృత్వంలో ఈ ఘోరం జరిగినట్లు పోలీసులు తేల్చారు. పులేందర్ గౌడ్ కు ఆరు నెలల క్రితం కోడేరు మండలం మైలారం గ్రామానికి చెందిన రంగస్వామితో ఓ భూమి కొనుగోలు సందర్భంలో పరిచయం ఏర్పడింది. ఆ సందర్భంలో తనకు గుప్త నిధుల సమాచారం తెలుసునని వాటి వివరాలు మీకు అందిస్తానని రంగస్వామి పులేందర్ గౌడ్ కు నమ్మబలికాడు. ఇందుకోసం తనకు కొంత మొత్తంలో నగదు అప్పచెప్పాలని కోరాడు. అయితే ఇదే అంశం మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి పట్టణాలకు చెందిన తన పరిచయస్తులకు చెప్పాడు పులేందర్ గౌడ్. సుమారు ఎనిమిది మంది కలిసి రంగస్వామి తో డీల్ సెట్ చేసుకున్నారు. ఈ మేరకు రూ.5లక్షల నగదు సైతం చెల్లించారు.

అయితే డబ్బు చెల్లించి 5 నెలలు గడుస్తున్న రంగస్వామి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో.. అందరూ కలిసి గట్టిగా నిలదీశారు. గుప్త నిధులు వెలికి తీయడం మీతో కాదని.. కర్ణాటకకు చెందిన ఓ తాంత్రిక పూజారిని పిలిపిస్తానని వారితో రంగస్వామి చెప్పాడు. ఇందుకు మరో రూ.10లక్షలు ఖర్చు అవుతాయని తేల్చాడు. లేదంటే అదే స్వామిజీతో.. మీపై తాంత్రిక పూజలు చేసి హతమార్చుతామని బెదిరించాడు. అయితే తమ వద్దే డబ్బు తీసుకుని తమనే చంపేస్తానని బెదిరిస్తాడా అని రంగస్వామిపై పులేందర్ గౌడ్ కక్ష పెంచుకున్నాడు.

**రంగస్వామి హత్యకు స్కెచ్**

ఎలాగైన సరే రంగస్వామిన అంతమొందించాలని భావించిన పులేందర్ గౌడ్, ఆయన బ్యాచ్ పక్కా స్కెచ్ వేశారు. జూలై నెల 29వ తేదీన దావత్ ఉందని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల కు పిలిచారు. అక్కడి నుంచి అల్లీపూర్ కు తీసుకెళ్లారు. అక్కడే దావత్ కు అన్ని ఏర్పాట్లు చేశారు. హత్య ప్రణాళికలో భాగంగా వెంట తెచ్చిన కల్లులో కలిపే మత్తు మందును చికెన్, కూల్ డ్రింక్ లో కలిపారు. ఆ ఆహారాన్ని రంగస్వామి తీసుకునేలా చేశారు. తీరా అవి తిని రంగస్వామి మత్తులోకి జారుకోగానే అక్కడి నుంచి నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారం గ్రామ శివారులోని పులేందర్ గౌడ్ ఫామ్ హౌస్ సమీపంలోని మామిడి తోటలోకి తీసుకెళ్లారు.

బతికి ఉండగానే రంగస్వామిని మామిడితోటలోనే గోతి తీసి పాతిపెట్టాలని భావించారు. అయితే చివరి నిమిషంలో ప్లాన్ మార్చి రంగస్వామిపై దాడి చేశారు నిందితులు. గోతి తవ్విన గునపంతో ఒక్కసారిగా తలపై బలంగా బాదారు. రంగస్వామి మరణం ధృవీకరణ చేసుకోకుండానే గోతిలో పడేసి పూడ్చేశారు. ఎవరికి అనుమానం రాకుండా అక్కడి నుంచి ఎవరికి వారు జారుకున్నారు. అప్పటి నుంచి పులేందర్ గౌడ్ బ్యాచ్ ఎవరికి ఏమి తెలియనట్లు ఎవరి పనులు వారు చేసుకుంటూ ఉండిపోయారు.

**మిస్సింగ్ కేసు దర్యాప్తులో హత్య మిస్టరీ**

ఇక బంధువులు అనారోగ్యంతో ఉన్నారని చూసేందుకు హైదరాబాద్‌కు వెళ్తానని చెప్పిన రంగస్వామి.. జాడ లేకపోవడంతో భార్య బెంగపెట్టుకుంది. రంగస్వామికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆ తర్వాత అనేక మార్లు కాల్ చేసిన రంగస్వామి ఫోన్ కలవలేదు. దీంతో హైదరాబాద్‌లోని బంధువులను ఆరా తీయగా.. తమ వద్దకు రాలేదని చెప్పారు. అక్కడా.. ఇక్కడా వెతికి చివరకు కోడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది రంగస్వామి భార్య. తన భర్త అదృశ్యమయ్యాడని ఆగస్టు 4వ తేదీన ఫిర్యాదు చేసింది. ఇక మిస్సింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలో పలువురిపై పోలీసులకు అనుమానం కలిగింది. అందులో భాగంగా అచ్చంపేట పట్టణానికి చెందిన పులేందర్ గౌడ్ ను తమదైన శైలిలో విచారించగా కేసు మిస్టరీ మొత్తం ఖాకీల కళ్లకు కట్టాడు.

నిందితుడి సమాచారం మేరకు కుటుంబ సభ్యులతో కలిసి నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ ఘటనాస్థలికి చేరుకుని పాతిపెట్టిన రంగస్వామి మృతదేహాన్ని వెలికితీశారు. అక్కడే డెడ్ బాడీకి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఇక ఘటనపై డీఎస్పీ నేతృత్వంలో లోతైన దర్యాప్తు చేస్తున్నారు. పులేందర్ గౌడ్ అతని బ్యాచ్ లోని మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మరొకరు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రధాన నిందితుడుగా ఉన్న పులేందర్ గౌడ్ నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## వరంగల్ ఫోర్ట్ మండల తహసీల్దార్, బండి నాగేశ్వర్ రావుపై ఏసీబీ కేసు నమోదు



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 29**

అనిశా అధికారులు అతనికి మరియు అతని బంధువులకు సంబంధం గల 7 ప్రదేశాలలో సోదాలు నిర్వహించి 1- భవనం (1.15 కోట్లు), 17.10 ఎకరాల (1,43 కోట్లు) వ్యవసాయ భూమి, ఆభరణాలు (బంగారం - 70 తులాలు %ు% వెండి 1.791 కిలోలు), చేతి గడియారాలు - 23, వాహనాలు (నాలుగు చక్రాల వాహనాలు - 2 ద్విచక్ర వాహనం -1) మరియు గృహోపకరణాలు వంటి స్థిర మరియు చరాస్తులు కలిగి ఉన్నట్లు గుర్తించినారు. గుర్తించిన ఆస్తుల విలువ డాక్యుమెంట్ విలువ ప్రకారం దాదాపు రూ.5,02,25,198/-. కేసు దర్యాప్తులో ఉన్నది.

## వివాహేతర సంబంధం పెట్టుకొని భర్తను చంపేసిన భార్య




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

హైదరాబాద్ - సరూర్ నగర్ పీఏస్ పరిధిలో దారుణం కోదండరాం నగర్ రోడ్డు నెం.7లో నివాసం ఉంటున్న జెల్లెల శేఖర్(40), చిట్టి(33) కొంతకాలంగా హరీష్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్న చిట్టి రాత్రి భర్త పడుకోగానే, ప్రియుడిని పిలిచి ఇద్దరు కలిసి హత్య ఉదయం ఏమి తెలియనట్లు నిద్రలోనే భర్త శేఖర్ చనిపోయాడని 100కు ఫోన్ చేసిన చిట్టి అనుమానంతో పోలీసులు తమదైన శైలిలో విచారించగా, తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు ఒప్పుకున్న చిట్టి చిట్టిని అరెస్ట్ చేసిన పోలీసులు.. పరారీలో ఉన్న ప్రియుడు హరీష్ కోసం గాలింపు

## ఐటీ సంస్థ సహకారంతో ఎనిమిది కోట్లు పెట్టి విశాఖ జిల్లాలో ఆర్టిఫిషియల్ ల్యాబ్ సిస్టం





**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ 29**

ప్రముఖ ఐటీ సంస్థ సైయెంట్ సహకారంతో రూ.8 కోట్లు వెచ్చించి విశాఖ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో వర్చువల్ గా ప్రారంభించాను. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రసంగించాను. విద్యార్థులే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద అని.. భవిష్యత్ లో వచ్చే ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చాను. సైయెంట్ కంపెనీని స్థాపించి ఈ రోజు 16వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న వ్యక్తి మోహన్ రెడ్డి గారని చెప్పాను. అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ పాఠశాలలో సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను ప్రారంభించాను. ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ టూల్స్ తో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను పరిశీలించాను.

## అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే

### ఛత్తీస్‌గడ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
### ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ
### ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు.

మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయండి

### హైకోర్టు కీలక తీర్పు 23 ఏండ్ల నుంచి కాంట్రాక్ట్ విధానంలోనే కొనసాగించడం చట్ట వ్యతిరేకం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

కాంట్రాక్ట్ పేరుతో ఏండ్ల తరబడి సేవలు చేయించుకుని, ఇప్పుడు ఉద్యోగ నియామకాలకు అర్హత సాధిస్తే అందులో 15 శాతం అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కాంట్రాక్ట్ సర్వీసు ఇస్తున్న వాళ్లను క్రమబద్ధీకరించకుండా తిరిగి నియామకాలు చేస్తామంటే కుదరదని స్పష్టం చేసింది. కాంట్రాక్ట్ సేవలందించిన వాళ్లను ఉద్యోగ నియామకాల్లో పాల్గొనాలని చెప్పడం సరికాదని వెల్లడించింది. రెగ్యులర్ నియామక ప్రక్రియలో ఎంపిక అయ్యాక ఉద్యోగ నియామకాలపై నిషేధం ఉందని చెప్పి వాళ్ల సర్వీసులను ఇప్పుడు వాడుకోమంటే ఎలాగని ప్రశ్నించింది. నియామకాలపై నిషేధం తొలగించాక వాళ్ల సేవలను విస్మరించి కొత్త నియామకాలు చేపట్టడానికి వీల్లేదని తీర్పు చెప్పింది. కాంట్రాక్ట్ పద్ధతిలో 6-15 ఏండ్లుగా పనిచేస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించకుండా 2013లో నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ అప్పట్లో దాదాపు 200 పిటిషన్‌లు వేశారు. వీటిని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు నియామకాలపై మధ్యంతర స్టే ఇచ్చింది. దీంతో వారంతా కాంట్రాక్ట్ పద్ధతిలోనే ఉద్యోగాలు చేస్తున్నారు. వాళ్ల సర్వీసును క్రమబద్ధీకరించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ మెదక్ జిల్లా సదాశివపేటకు చెందిన మీరాభారు ఇతరులు వేసిన పిటిషన్లను జస్టిస్ నగేశ్ భీమపాక విచారించి పైవిధంగా తీర్పు చెప్పారు.

**ఉద్యోగాలకు అర్హులు**

'వాళ్లు కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్నారు. ఉద్యోగాలకు అర్హులు. గతంలో రెగ్యులర్ పోస్టులకే ఎంపికయ్యారు. అయితే, అప్పుడు ఉద్యోగ నియామాకాలపై బ్యాన్ ఉండటంతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ నిషేధం ఉన్న నేపథ్యంలో వారు కాంట్రాక్ట్ పద్ధతిలో చేస్తున్నారని చెప్పి ఇప్పుడు వాళ్లను అలాగే కొనసాగించేందుకు వీల్లేదు. తాజాగా నోటిఫికేషన్ జారీచేసి వాళ్లకు 15 శాతం వెయిటేజీ మార్కులు ఇస్తామంటే కుదరదు. నియామకాలపై నిషేధం ఎత్తివేసినపుడు కాంట్రాక్ట్ కింద పనిచేస్తున్నవారికి ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. అందుకు విరుద్ధంగా వారిని పరీక్షలు రాసి ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలనడం చెల్లదు. ఇది చట్టవిరుద్ధమే. 2013లో పిటిషన్ దాఖలు చేశారు. అప్పటి నుంచి పనిచేస్తున్నా ఇంకా కాంట్రాక్ట్ విధానంలోనే కొనసాగించడం చట్ట వ్యతిరేకం. ఈ మేరకు పలు సుప్రీం కోర్టు తీర్పులు ఉన్నాయి' అని హైకోర్టు తీర్పు చెప్పింది.

**అంగన్‌వాడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీపై ఆక్షేపణ**

సూపర్‌వైజర్‌గ్రేడ్-2 పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో అంగన్‌వాడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు 15 శాతం వెయిటేజ్ మార్కులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను హైకోర్టు తప్పుపట్టింది. గతంలో వారంతా రెగ్యులర్ పోస్టులకే ఎంపికయ్యారని, అయితే, అప్పుడు ఉద్యోగ నియామాకాలపై నిషేధం ఉండటంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేసింది.

**వరద సాయం వివరాలివ్వండి :ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా గత కొన్ని రోజులుగా వర్షాలు వరదలుగా మారడంతో బాధితులకు ప్రభుత్వం అందజేసిన సహాయక చర్యలపై నివేదిక అందజేయాలని హైకోర్టు రాష్ట్రానికి ఆదేశాలు జారీ చేసింది. విపత్తుల నిర్వహణ చట్టం కింద గతంలో ఇదే అంశంపై జారీ చేసిన మార్గదర్శకాలను ఏ మేరకు అమలు చేశారో చెప్పాలంది. ఇందుకు సంబంధించి గురువారం ఆదేశాలు జారీ చేసింది. వరదలపై గతంలో దాఖలైన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ విచారించింది. పిటిషనర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా కామారెడ్డి, మెదక్, రాజన్నసిరిసిల్ల, నిర్మల్, నిజామాబాద్‌తో సహా 10 జిల్లాల్లో వరద ప్రభావం ఉందన్నారు. దారుణపరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ వరద సహాయక చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. షెల్టర్లు, ఆహారం, నీరు అందిస్తోందని, వైద్యసేవలు కూడా అందుబాటులో ఉన్నట్టు వివరించారు.

తగిన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలన్న పిటిషనర్ న్యాయవాది అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన చర్యలు తెలుసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని, కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను సెప్టెంబరు 17కు వాయిదా వేసింది.

**పేలుళ్లకు ఎవరు అనుమతిస్తారో చెప్పండి**

కొండలు, రాళ్లను తొలగింపునకు పేలుళ్లు నిర్వహించాలంటే అనుమతి ఇచ్చే అధికారి ఎవరో తెలియజేయాలని రాష్ట్రానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ సిటీ పోలీసు చట్టం కింద కమిషనర్ అనుమతులు మంజూరు చేస్తున్నప్పటికీ దీనిపై స్పష్టత లేదంది. అధికారి ఎవరో తెలిస్తే ప్రతివాదిగా చేసి తగిన ఆదేశాలిస్తామని ప్రకటించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ న్యాయవిహార్ వెనుక రాత్రిళ్లు పేలుళ్లు జరపడంపై హైకోర్టు న్యాయమూర్తి రాసిన లేఖను పిల్‌గా పరిగణించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ గురువారం విచారించింది. పేలుడు నిర్వహించడానికి ప్రత్యేక అధికారి ఉన్నారని, కలెక్టర్‌కు కూడా అధికారం ఉందని ప్రభుత్వం చెప్పింది. జూబ్లీహిల్స్‌లో రాత్రి 10 నుంచి తెల్లవారు జామున 4 గంటల వరకు మార్చి 31వరకు పేలుళ్లు నిర్వహించడానికి అనుమతి మంజూరైందని తెలిపింది. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను సెప్టెంబరు 16కు వాయిదా పడింది.

## తెలంగాణలో 2 లక్షల 20 వేల ఎకరాల్లో పంట నష్టం.. కామారెడ్డిలో 77 వేల ఎకరాలు..ఏ జిల్లాలో ఎంత నష్టం అంటే

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29**

తెలంగాణలో గత మూడు రోజులుగా అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి. గత మూడు రోజులుగా మెదక్, కామారెడ్డి,ఆదిలాబాద్,నిజామాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడుతున్నాయి.

జనజీవనం అస్తవ్యస్థమయ్యింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు తెగిపోతున్నాయి.ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది.రైతులు తీవ్రంగా నష్టపోయారు.

భారీ వర్షాల కారణంగా పంట నష్టాలపై ఆగస్టు 29 ప్రాథమిక రిపోర్ట్ విడుదల చేసింది వాతావరణ శాఖ. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా పంటలకు తీవ్ర నష్టం కలిగించాయని తెలిపింది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొత్తం 28 జిల్లాల్లో 2 లక్షల 20 వేల443 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని... రాష్ట్రవ్యాప్తంగా లక్షా 43 వేల 304 మంది రైతులు నష్టపోయారని వ్యవసాయశాఖ అంచనా వేసింది.

అత్యధికంగా కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పంటల నష్టం ఎక్కువగా నమోదైంది. కామారెడ్డి జిల్లాలోనే 77 వేల394 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. మెదక్ జిల్లాలో 23 వేల169 ఎకరాలు, ఆదిలాబాద్‌లో 21 వేల276 ఎకరాలు, నిజామాబాద్‌లో 18 వేల 417 ఎకరాలు,




కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలో 15 వేల 317 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి.

ఆ తర్వాత అత్యధికంగా నష్టపోయిన జిల్లాల్లో మంచిర్యాల,ఖమ్మం, నిర్మల్, సూర్యపేట, సిద్దిపేట సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల ,పెద్దపల్లి, వనపర్తి, భూపాలపల్లి, మహబూబ్ నగర్ , ములుగు,సిరిసిల్లా, నాగర్ కర్నూల్, నల్గొండ, జగిత్యాల రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి.

జిల్లాల వారీగా చూస్తే వరి పంట అత్యధికంగా దెబ్బతింది. మొత్తం 1.09 లక్షల ఎకరాలు వరి నీట మునిగింది. పత్తి 60 వేల ఎకరాలు నష్టం చవిచూసింది. మెక్కజొన్న 16 వేల ఎకరాలు, వేరుశనగ 20వేల 900 ఎకరాల్లో దెబ్బతింది. సోయాబీన్, టమాట, మిర్చి, మినుములు, ఇతర హార్టికల్చర్ పంటలు కూడా గణనీయంగా దెబ్బతిన్నాయని తెలిపింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు అధ్యక్షతన స్టేట్ ఆఫీస్ లో శాసనసభ, శాసనమండలి సభ్యుల సమావేశం

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 29 పాల్గొన్న ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి ఈ సమావేశంలో బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి బిజెపి శాసన మండలి పక్ష నాయకులు ఎవిఎన్ రెడ్డి బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి పలువురు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.



## యాంకర్ లోబోకు ఏడాది జైలు శిక్ష విధించిన జనగామ కోర్టు

**జనగాం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 29**

2018లో తన కారులో హైదరాబాద్ వస్తుండగా, నిడిగొండ వద్ద ఆటోను ఢీ కొట్టిన లోబో ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మేడె కుమార్, పెంబర్తి మణెమ్మ మృతిచెందగా కేసు నమోదు చేసిన పోలీసులు నిన్న ఈ కేసు విచారిస్తూ లోబోకు ఏడాది జైలు శిక్షతోపాటు, రూ.12,500 జరిమానా విధించిన జనగామ కోర్టు

